మాట్లాడుతున్న ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సుధాకరాచారి

'వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలి'

తొర్రూరు, ఫిబ్రవరి 18: ఎస్టీటీ, స్కూల్ అసిస్టెంట్ల మధ్య వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలని ఎస్టీయూ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి డిమాండ్ చేశారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్టీయూ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న డీఏలు చెల్లించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కర్మకాండలు చేసిన ఉద్యోగికి 15 రోజుల వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలన్నారు. కేజీబీవీ, ఎస్ఎస్ఏలో పని చేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి మినిమం టైం స్కేల్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వెంటనే స్కావెంజర్లను నియమించాలని కోరారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలన్నారు. ఆదాయ పన్ను పరిమితి రూ.10 లక్షలకు పెంచాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ అలుపెరుగని పోరాటం చేస్తున్నదన్నారు. ఈ సమావేశంలో ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి జీ యాకూబ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రప్రకాశ్, గుంటుక యాకయ్య, శ్రీనివాస్, రమేశ్, హరికృష్ణాచారి, ముఖ్య సలహాదారుడు విజయకుమార్ పాల్గొన్నారు.

నటుడు శివకృష్ణతో మాట్లాడుతున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

వధూవరులకు ఆశీర్వాదం

కురవి, ఫిబ్రవరి 18 : మండలంలోని నారాయణపురం గ్రామ అధ్యక్షుడు అల్లూరి వీరభద్రరాజు, నిర్మలామణి దంపతుల కూతురు సాయిమంజూష, చైతన్యవర్మ వివాహ వేడుకల్లో ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేశ్‌రెడ్డి వేర్వేరుగా పాల్గొన్నారు. వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట జడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, మండలాధ్యక్షుడు లాలయ్య, నర్సింహులపేట మండల ప్రధాన కార్యదర్శి కుంభం సువీర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రవి, రాజూనాయక్, రామచంద్రయ్య, వాసురాజు, కిశోర్‌వర్మ, భాస్కర్ పాల్గొన్నారు. కాగా, వివాహ వే డుకలకు హాజరైన ప్రముఖ సినీ నటుడు శివకృష్ణతో రెడ్యానాయక్ ముచ్చటించారు.

ట్రేవిస్ స్టాండ్ బహూకరణ

స్టాండ్‌ను గ్రామానికి బహూకరిస్తున్న దాత దామోదర్‌రెడ్డి

దంతాలపల్లి, ఫిబ్రవరి 18 : మండలంలోని రామానుజపురం గ్రామంలో మూగజీవాలకు చికిత్స అందించేందుకు రూ. 20వేల విలువైన ట్రేవిస్ స్టాండ్‌ను గ్రామానికి చెందిన దాత అక్కిరెడ్డి దామోదర్‌రెడ్డి బహూకరించారు. ఆదివారం పశువైద్యాధికారి వినోద్ దానిని ప్రారంభించి మాట్లాడారు. గతంలో పశువులకు టీకాలు వేయాలంటే చెట్లు, విద్యుత్ స్తంభాలకు కట్టేయాల్సి వచ్చేదని, రైతుల కోసం దామోదర్‌రెడ్డి స్టాండ్‌ను బహూకరించడం అభినందనీయమన్నారు. మధుకర్‌రెడ్డి, శ్రీను, వెంకన్న పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

REAL ESTATE

PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 2 వేలకు 1గజం భూమి, యాదగిరిగుట్ట దగ్గర @ ఆలేరు, జీడికల్లు రామాలయ, ప్రసిద్ధ శివాలయం దగ్గర్లో, స్పాట్ రిజి. 100% వాస్తు. Cont: 9030769178.
NTW-323015

★ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్‌లో KTK-8 ఇంక్లైన్ రోడ్డుకు 450 చ.గ.ల కమర్షియల్ ప్లాట్ అమ్మబడును. ఆసక్తి గల వారు సంప్ర. సెల్ నెం. 7815846353.
NTW-321425

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA
9182777563
9182777618
9182777213

WARANAGAL
9182777556
9182777557
9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

తండాల అభివృద్ధికి కృషి

- పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తాం
- ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్
- సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ఆర్టీసీ బస్టాండ్ నందు మేడారానికి బస్సు సర్వీస్‌లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 18 : నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం తండాలకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సోమ్లా తండాలో రూ.60 లక్షలు, అయోధ్య గ్రామంలో రూ.40లక్షలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరు గ్యారెంటీలను తప్పనిసరిగా అమలు చేస్తామన్నారు. రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై గ్రామాల్లో సర్వే జరుగుతున్నదని, ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందిస్తామన్నారు. తండాలు, గూడేలకు తప్పనిసరిగా రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండి అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ భూక్యా మౌనికాసురేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, ఎంపీటీసీ రాంచంద్రు, మాజీ సర్పంచ్ ఇస్లావత్ బాలాజీ, జీ హేమంత్, వెంకన్న, సుజాత అమర్‌సింగ్, నారాయణ సింగ్, వార్డ్ మెంబర్లు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

బొడ్రాయి వద్ద పూజలు

పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ బొడ్రాయి కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. పుర ప్రముఖులు, వ్యాపారవేత్తలు అన్నివర్గాల ప్రజలతో కలిసి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా బొడ్రాయి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు, పూజారులు పాల్గొన్నారు.

ఉచిత బస్సుసేవలను సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ప్రవేశపెట్టిన ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మురళీనాయక్ సూచించారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో సమ్మక్క-సారలమ్మ మేడారం జాతర బస్సుల సెంటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆర్టీసీ నిబంధనలు పాటిస్తూ ఉచిత సౌకర్యాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నీటి సరఫరా, వైద్య శిబిరం, జాతర కోసం ప్రత్యేక టికెట్ కౌంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. బస్టాండ్‌లో మహిళలకు అసౌకర్యం కలగకుండా డిపో వాసి జాగ్రత్తలు పాటించాలన్నారు. డిపో నుంచి జాతర వరకు మహిళలకు ఆధార్ కార్డ్ చూపితే ఉచిత ప్రయాణం కల్పించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం, కండక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఇనుగుర్తి : మండలంలోని కోమటిపల్లిలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అదే గ్రామానికి చెందిన మేకల వెంకన్న యాదవ్ ఇటీవల మృతిచెందగా, ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థికసాయం అందజేశాడు.

పనుల్లో నాణ్యత పాటించాలి

కేసముద్రం: సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవని ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ కాంట్రాక్టర్లను హెచ్చరించారు. ఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా మంజూరైన రూ.25లక్షలతో కల్వల గ్రామంలో, రూ.25 లక్షలతో అమీనాపురం గ్రామంలో సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించి మా ట్లాడారు. పది కాలాల పాటు పనులు గుర్తుండేలా చేప ట్టాలన్నారు. అర్హులందరికీ ఆరు గ్యారెంటీలను అంద జేస్తామన్నారు. ఎంపీటీసీ అంబటి లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు గంట సంజీవరెడ్డి, అల్లం నాగేశ్వర్‌రావు, ఏ మహేందర్‌రెడ్డి, రావుల మురళి, చిలువేరు సమ్మయ్య గౌడ్, గంట రామ్మోహ న్‌రెడ్డి, పెద్దగాని శ్రీను, రవి, కల్లె శ్రీనివాస్‌రెడ్డి, గండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

24, 25న బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలు

మహబూబాబాద్: బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలను ఈ నెల 24, 25న నిర్వహించనున్నట్లు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్, చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో వేదపండితులతో బొడ్రాయి వేడుకలపై ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు పూర్తి బాధ్యత తీసుకొని బొడ్రాయి వేడుకలను విజయవంతం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, చుక్కల ఉదయచందర్, నీరుటి లక్ష్మీనారాయణ, ఖలీల్, ఎడ్ల వేణుమాధవ్, ఆకుల హరిప్రసాద్, చిట్యాల జనార్దన్, పిల్లి సుధాకర్, కర్నూరపు గోపి, పోతరాజు రాజు, కోడి శ్రీను, మొగిలి ప్రసాద్, గిరిధర్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం : పనులు ప్రారంభించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్

ఆర్టీసీ సేవలను సక్రమంగా వినియోగించుకోవాలి

బస్టాండ్‌లో మేడారం క్యాంప్ సేవలను ప్రారంభించిన డీఎస్పీ సురేశ్

మేడారం ప్రత్యేక క్యాంప్‌ను ప్రారంభిస్తున్న డీఎస్పీ సురేశ్, డీఎం విశ్వనాథ్

తొర్రూరు, ఫిబ్రవరి 18 : మేడారం జాతరకు వెళ్లే భక్తులు ఆర్టీసీ సేవలను సక్రమంగా వినియోగించుకోవాలని తొర్రూరు డీఎస్పీ వీ సురేశ్ సూచించారు. మేడారం భక్తుల కోసం తొర్రూరు బస్ డిపో ద్వారా అందిస్తున్న సేవలను ఆదివారం తొర్రూరు బస్టాండ్‌లో ఆయన డిపో మేనేజర్ బీ విశ్వనాథ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. మహాలక్ష్మీ పథకాన్ని మేడారం భక్తులకు వర్తింపజేస్తున్నందున మహిళా భక్తుల సంఖ్య గణనీయమంగా పెరిగే అవకాశముందన్నారు. జాతరకు వెళ్లే మహిళలు విలువైన బంగారు ఆభరణాలు, పెద్ద మొత్తంలో డబ్బులు వెంట తీసుకెళ్లొద్దని సూచించారు. ఇండ్లలో కూడా బంగారు నగలు, డబ్బులను జాగ్రత్త భద్రపర్చుకోవాలన్నారు. చిన్న పిల్లల విషయంలో కుటుంబ సభ్యులు నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. బస్టాండ్‌లో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేస్తామని, సీసీ టీవీల నిరంతర నిఘా ఉంటుందన్నారు. డిపో మేనేజర్ విశ్వనాథ్ మాట్లాడుతూ.. తొర్రూరు బస్ డిపో పరిధిలోని తొర్రూరు బస్టాండ్ నుంచి 156, వర్ధన్నపేట బస్టాండ్ నుంచి 30, మొత్తం 186 ప్రత్యేక బస్సులను మేడారం వెళ్లే భక్తుల కోసం నడుపుతామన్నారు. బస్టాండ్‌లో భక్తులకు నీడతోపాటు తాగునీటి వసతి, వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో అల్పాహారం, భోజన సౌకర్యం కల్పించేలా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తొర్రూరు బస్టాండ్ నుంచి మేడారానికి రాకపోకలకు సంబంధించి పెద్దలకు రూ.350, పిల్లలకు రూ.190 టికెట్ ధరను చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రజితారెడ్డి, తిరుమల్‌రావు, వినయ్‌కుమార్‌తోపాటు మల్లికార్జున్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఇనుగుర్తి, ఫిబ్రవరి 18 : మండలంలోని కోమటిపల్లిలో ఆదివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అదే గ్రామానికి చెందిన మేకల వెంకన్న యాదవ్ ఇటీవల మృతిచెందగా, ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశాడు.

మౌన ర్యాలీ నిర్వహిస్తున్న జైనులు

మౌన ర్యాలీ

డోర్నకల్, ఫిబ్రవరి 18: జైన గురువు ఆచార్య 108 శ్రీ విద్యాసాగర్‌జీ(78) మహారాజ్ సల్లేఖనం ద్వారా అమరులయ్యారు. ఈ సందర్భంగా డోర్నకల్‌లో ఆదివారం జైనులు నివాళులర్పించి, మౌనర్యాలీ తీశారు.

జాలర్లకు చిక్కిన 15 కిలోల చేప

బయ్యారం : బయ్యారం శివారులోని పాకాల ఏరులో ఆదివారం చేపలు పట్టిన జాలర్లకు పెద్ద చేప చిక్కింది. దాదాపు 15కిలోలు ఉన్న ఈ చేపను మార్కెట్‌లో విక్రయించగా,ఓ వ్యక్తి కొనుగోలు చేశాడు.

రైలుకింద పడి సీఆర్పీఎఫ్ జవాన్ ఆత్మహత్య

కాజీపేట, ఫిబ్రవరి 18: కాజీపేట రైల్వే జంక్షన్-హసన్‌పర్తి రోడ్డు రైల్వేస్టేషన్ల మధ్య సీఆర్పీఎఫ్ జవాన్ రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. కాజీపేట జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం అర్ధరాత్రి తర్వాత రైలు కింద పడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం వచ్చింది. ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా ఆత్మహత్య చేసుకున్నట్లు నిర్ధారించారు. మృతుడి జేబులో దొరికిన ఆధార్‌కార్డు ఆధారంగా చిరునామా గుర్తించారు. మృతుడు కమలాపూర్ మండలం గూడూరుకు చెందిన తెప్ప శ్రావణ్‌కుమార్(44), జీడీ 143 బెటాలియన్ మణిపూర్‌లో సీఆర్పీఎఫ్ జవాన్‌గా పనిచేస్తున్నాడని, 15 రోజుల క్రితం సెలవుపై వచ్చాడని వివరించారు. పోస్ట్‌మార్టం తర్వాత మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. మృతుడి భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎస్‌బీఐ ఏటీఎంలో చోరీ

- గ్యాస్ కట్టర్‌తో ధ్వంసం చేసి రూ. 29.70లక్షల నగదు అపహరణ
- బయ్యారంలో ఘటన

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఏఎస్పీ చెన్నయ్య

బయ్యారం, ఫిబ్రవరి 18: ఏటీఎంను ధ్వంసం చేసి నగదును అపహరించిన ఘటన మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో శనివారం అర్ధరాత్రి తర్వాత జరిగింది. వివరాలిలా ఉన్నాయి. బయ్యారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లోని ఇల్లందు-మహబూబాబాద్ జాతీయ రహదారి(ఎన్‌హెచ్ 930 పీ) పక్కన ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంను దొంగలు పగులగొట్టి, అందులో ఉన్న రూ. 29.70 లక్షల నగదును అపహరించారు. ఆదివారం ఉదయం ఏటీఎంలో డబ్బులు డ్రా చేసేందుకు వెళ్లిన వారు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలాన్ని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, ఎస్సై ఉపేందర్ పరిశీలించారు. మహబూబాబాద్ నుంచి వచ్చిన క్లూస్ టీం వేలుముద్రలు, ఆనవాళ్లు సేకరించింది. సీసీ ఫుటేజీని పరిశీలించిన పోలీసులు నల్ల కారులో రాత్రి 2.30 గంటలకు వచ్చిన ఆరుగురు దొంగల గ్యాంగ్ రెక్కీ నిర్వహించిన అనంతరం ఏటీఎంలోకి చొరబడి గ్యాస్ కట్టర్‌తో మిషన్‌ను పగులగొట్టి గంట వ్యవధిలోనే చోరీ పూర్తి చేసినట్లుగా ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. అనంతరం ఘటనా స్థలాన్ని ఏఎస్పీ చెన్నయ్య పరిశీలించి, చోరీ జరిగిన తీరును స్థానిక పోలీసులను అడిగి తెలుసుకున్నారు. దొంగతనాల్లో ఆరితేరిన గ్యాంగే ఈ చోరీకి పాల్పడి ఉండవచ్చునని, ఆధారాలను సేకరించామని, త్వరలో పట్టుకుంటామన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన అంతర్‌రాష్ట్ర ఏటీఎం దొంగల గ్యాంగ్ పనే అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు.

ఘనంగా ఉషాదయాకర్‌రావు జన్మదిన వేడుకలు

తొర్రూరు: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తొర్రూరు, ఫిబ్రవరి 18 : బీఆర్ఎస్ మండల యువజన విభాగం ఆధ్వర్యంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు బీఆర్ఎస్ యుజన విభాగం నాయకులతో కలిసి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల సోషల్ మీడియా అధ్యక్షుడు మంగళంపల్లి వినయ్‌కుమార్, అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, కడియం విశ్వకాంత్, యాసారపు వెంకటేశ్వర్లు, చెట్టుపెల్లి సోమయ్య, బొలగాని వెంకన్న, సైదులు, రాంబాబు, గుండాల రంజిత్, షేక్ సలీం, రవిశంకర్, బాబురావు పాల్గొన్నారు.

పెద్దవంగరలో..

పెద్దవంగర : ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయా కర్‌రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య కేక్‌టక్ చేసి శుభాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్‌సంజయ్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ ముజీబొద్దీన్, మండల యూత్ అధ్యక్షుడు కాసాని హరీశ్, గ్రామ అధ్యక్షుడు లింగమూర్తి, గంగాధర్, వెంకట్‌రెడ్డి, కుమారస్వామి, మండల ప్రచార కార్యదర్శి పూర్ణచందర్ పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు పట్టువస్త్రాలు అందజేస్తున్న ఆలయ పూజారులు

పగిడిద్దరాజు ఆలయంలో మంత్రి పూజలు

గంగారం, ఫిబ్రవరి 18 : మండలంలోని పూనుగొండ్ల గ్రామంలో కొలుదీరిన సమ్మక్క భర్త పగిడిద్దరాజు ఆలయాన్ని ఆదివారం మంత్రి సీతక్క సందర్శించారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి పూనుగొండ్లకు రావడంతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు మంత్రికి పట్టు వస్త్రాలను అందజేశారు. ఆలయ పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ లాంఛనం ప్రకారం పగిడిద్దరాజును పూనుగొండ్ల నుంచి మేడారానికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో అంకిత్, ఎంపీపీ సరోజన, జడ్పీటీసీ ఈసం రమ, వైస్ ఎంపీపీ వీరభద్ర పాల్గొన్నారు.

మాస్కులు, టోపీలను అందజేస్తున్న రెడ్‌క్రాస్ చైర్మన్ పీవీ ప్రసాద్

ఆర్టీసీ ఉద్యోగులకు మాస్కులు, టోపీల అందజేత

మహబూబాబాద్, ఫిబ్రవరి 18 : మహబూబాబాద్ ఆర్టీసీ బస్ స్టేషన్‌లో ఆదివారం మేడారం జాతర బస్సుల ప్రారంభోత్సవం సందర్భంగా డిపో మేనేజర్ శివకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మాస్కులు, టోపీలు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. మేడారం జాతరకు బస్సులు నడిపే ఉద్యోగులు వ్యాధుల బారిన పడకుండా మాస్కులు, టోపీలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ రవి, సభ్యులు పట్టాభి లక్ష్మయ్య, ఎన్ శ్రీనివాస్‌రెడ్డి, కట్ల వెంకన్న, బోడ వినోద్‌కుమార్, నర్సిరెడ్డి, అశోక్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టుబడిన నల్ల బెల్లం చూపుతున్న ఎస్సై సంతోష్‌రావు

50 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

డోర్నకల్, ఫిబ్రవరి 18 : అక్రమంగా తరలిస్తున్న 50 క్వింటాళ్ల నల్ల బెల్లం, రెండు క్వింటాళ్ల పటికను ఆదివారం డోర్నకల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై సంతోష్‌రావు కథనం ప్రకారం.. డోర్నకల్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు లింగాల వైపు నుంచి మహబూబాబాద్‌కు వెళ్తున్న డీసీఎంను ఆపి తనిఖీ చేశారు. అందుల్లో 50 క్వింటాళ్ల నల్లబెల్లం, రెండు క్వింటాళ్ల పటికను గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. డీసీఎం డ్రైవర్ తమిళనాడు రాష్ట్రం సేలం జిల్లా మెట్టూరు మండలం సూరపల్లికి చెందిన ఎన్ కందస్వామిగా గుర్తించి అరెస్టు చేశారు. కానిస్టేబుల్స్ సైదులు, వీరన్న, రవి, శ్రావణ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రవి

ఏజెన్సీలో సమస్యలను పరిష్కరించాలి

కొత్తగూడ, ఫిబ్రవరి 18 : ఏజెన్సీవాసుల సమస్యలను పరిష్కరించాలని తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి అన్నారు. కొత్తగూడ మండలం వేలుబెల్లి గ్రామంలో తుడుందెబ్బ ముఖ్యకార్యకర్తల సమావేశం ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి ముంకిడి సతీశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి కొత్తగూడ మండలంలో ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలకు సొంత భవనాలు లేక, అధికార యంత్రాంగం అందుబాటులో ఉండక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. విద్యాలయాల్లో వసతులు లేక విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. పీహెచ్‌సీలు, హెల్త్ సెంటర్లలో ప్రజలకు మెరుగైన వైద్యం అందడం లేదన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో సిబ్బంది కొరత ఉందని, ఉన్న సిబ్బంది కూడా సక్రమంగా విధులకు హాజరు కావడం లేదన్నారు.కొత్తగూడ వైద్యశాలను వంద పడకలకు అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. పశువైద్యశాల భవనం శిథిలావస్థలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దబోయిన లక్ష్మీనారాయణ, జీవన్, దారం వీరస్వామి, మంకిడి లక్ష్మీపతి, ధనసరి వెంకటేశ్, ధనసరి శరత్, సారయ్య, రామయ్య, నాగేశ్వర్‌రావు, దుగ్గారావు పాల్గొన్నారు.

కెనాల్‌లో కొట్టుకొచ్చిన బాలిక మృతదేహం

కేసముద్రం, ఫిబ్రవరి 18 : మండలంలోని మూలస్తంభం వద్ద ఉన్న డీబీఎం - 48 కెనాల్‌లో బాలిక మృతదేహం కొట్టుకొచ్చినట్లు ఏఎస్సై కృష్ణమూర్తి ఆదివారం తెలిపారు. ఏఎస్సై కథనం ప్రకారం.. సిద్దిపేట జిల్లాకు చెందిన సమాని రవి-స్వప్న ఊరూరూ తిరుగుతూ సర్కస్ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో వీరు పర్వతగిరి మండలం ఇస్లావత్ తండాలో కొన్ని రోజుల నుంచి నివాసముంటున్నారు. వారి కూతురు సంధ్య (7) ఈ నెల 17 నుంచి కనిపించక పోవడంతో తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పర్వతగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, కెనాల్‌లో మృతదేహం కొట్టుకురావడంతో మూలస్తంభం వద్ద స్థానికులు గమనించి, బయటికి తీసి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం దవాఖానాకు పంపించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం


నగదు అందిస్తున్న ఉపాధ్యాయులు

పాలకుర్తి, ఫిబ్రవరి 18 : మండలంలో వల్మిడి గ్రామానికి చెందిన రామరాజు యాదగిరి ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తూ ఇటీవల హనుమకొండలో జరిగిన ప్రమాదంలో మృతిచెందాడు. ఆదివారం గ్రామానికి చెంది న ఉపాధ్యాయులు, మిత్రులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.50వేల ఆర్థిక సాయం అందించారు. జక్కుల రవీందర్, వీరమల్ల బాబయ్య, పోతుగంటి నర్సయ్య, దోకూరు రాములు, దోకూరు సైదులు, వీరమల్ల రంజిత్, తండా మల్లయ్య, కాసర్ల యాదగిరి, నీరటి వేణు, కొండా గణేశ్, కూటికంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.